# సి. వేంకటేశ్వర రావు

## బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్

గోదావరి పైపులే రైతుకు శ్రీరామ రక్ష అంటూ....దశాబ్దాల తరబడి వాడి తుప్పు పట్టిన జిఐపైపులకు, ఎండకు పాడైపోయే పివిసి పైపులకు చెక్ చెపుతూ నాణ్యమైన పైపులను రైతులకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించిందే గోదావరి పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్.. 1991లో ఈ సంస్థను రాజేంద్ర కుమార్‌తో కలిసి ప్రారంభించారు ఫౌండర్ సి.వెంకటేశ్వరరావు . బిజినెస్ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన వెంకటేశ్వరరావు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి స్టాస్టిక్స్‌లో గ్రాడ్యూయేట్ పట్టా పొందడమే కాదు యూనివర్సిటీ టాపర్‌గా నిలిచారు. 16 సంవ్సరాల వయసులోనే కార్గో బిజినెస్‌ను ప్రారంభించారు. ఆయన సారధ్యంలో గోదావరి పాలీమర్స్ దాదాపుగా 3.5లక్షల కిలోమీటర్ల పైప్‌లైన్స్‌ను వేసారు. ఎపి,తెలంగాణతోపాటు కర్ణాటక,తమిళనాడు రాష్ట్రాల్లో సైతం తన కార్యాకలాపాలు కొనసాగిస్తోంది గోదావరి పాలీమర్స్.

సంవత్సరానికి 240 టన్నుల ప్రొడక్షన్‌తో ప్రారంభమైన గోదావరి పాలీమర్స్...ఆయన ఆధ్వర్యంలో 25వేల టన్నుల సామర్ధ్యానికి విస్తరించింది. 20ఎమ్ఎమ్ పైపు సైజ్‌ల నుంచి 500 MM పైపుల వరకు ఇక్కడ తయారు చేస్తున్నారు. HDPE పైప్ ఫిట్టింగ్స్, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులను రైతులకు అందిస్తోంది. కంపెనీ టర్నోవర్ సైతం 0.42 కోట్ల నుంచి 342 కోట్లకు చేరడంలో వెంటేశ్వరరావు కృషి మరవలేనిది. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి పంటపొలాలకు మళ్ళించడమే తమ లక్ష్యం అంటు తన ప్రస్తానాన్ని కొనసాగిస్తున్న గోదావరి పాలీమర్స్ ఫౌండర్,ఎమ్‌డి సి. వేంకటేశ్వరరావు... సాక్షి ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2017- బిజినెస్ విభాగంలో బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్‌గా త్కరిస్తోంది సాక్షి.